# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 10-02-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'పరీక్షా పే చర్చ' 8వ సంచిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యార్థులతో సంభాషించారు.**
2. **ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**
3. **రాష్ట్రంలో జాతీయ రహదారులను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి బీ.సీ. జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.**
4. **కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేసుకుంటూ పాలన సాగిస్తోందని రాష్ట్ర పర్యాటక, శాఖ మంత్రి కందులు దుర్గేష్ వెల్లడించారు.**
5. **గుంటూరు జిల్లా మంగళగిరిలోని అంతర్జాతీయ క్రీడా మైదానంలో ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 ఈ రోజు ప్రారంభమైంది.**

==========================

విద్యార్థులలో పరీక్షల ఒత్తిడిని తగ్గించేదుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారితో సంభాషించే 'పరీక్షా పే చర్చ' 8వ సంచిక కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ప్రధానమంత్రి సంభాషించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రధానమంత్రిని వాతావరణ మార్పులపై ప్రశ్నను అడగగా..ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ... పర్యావరణ పరిరక్షణ కోసం మిషన్ లైఫ్ -పర్యావరణహిత జీవనశైలి కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని తెలిపారు. ప్రకృతి పరిరక్షణ భారత సంస్కృతిలో భాగమని ప్రధానమంత్రి పేర్కొంటూ..

..వాయిస్...32 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని రాష్ట్రంలోని పశ్చిమగోదావరి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఆశక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించే విధంగా పెద్ద తెరలను రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది. పరీక్షా పే చర్చా కార్యక్రమంపై

తిరుపతికి చెందిన విద్యార్థులు ఆకాశవాణితో మాట్లాడుతూ,

వాయిస్ .... 25 సెకన్లు

---------------------------

ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి ఈరోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు వైద్య సేవలు పొందుతున్నారని చెప్పారు. గుండె జబ్బులకు సంబందించిన 60 వేల రూపాయలు విలువైన ఇంజక్షన్ ఉచితంగా ఇస్తున్నామని. అన్ని ఆస్పత్రుల్లో ఇంజక్షన్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు ఆరోగ్యశ్రీకి.. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు.

---------------------------

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకంపై మూడురోజుల పాటు తిరుపతిలో నిర్వహించిన అవగాహనా మేళాకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ–ఎస్పీడీసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..వినియోగదారులకు కరెంట్ ఛార్జీలను తగ్గించాలనే లక్ష్యంతో సూర్య ఘర్ పథకాన్ని కేంద్రప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ద్వారా సౌర శక్తి ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జాతీయ రహదారులను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీ.సీ. జనార్ధన్ రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో నూతనంగా నిర్వహించిన రహదారులు భవనాల శాఖ అతిథి గృహాన్ని ఆయన నిన్న ప్రారంభించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ... జాతీయ రహదారుల కోసం కేంద్ర ప్రభుత్వం 80 వేల కోట్లను మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 27 వేల కిలోమీటర్ల రోడ్లకు గాను 18 వేల కిలోమీటర్ల రహదారులను మరమ్మతులు చేశామన్నారు. మిగిలిన రహదారులకు కూడా మరమ్మతులు పూర్తి చేస్తామని మంత్రి తెలియజేస్తూ,..

వాయిస్..22 సెకన్లు

---------------------------

నులిపురుగుల నివారణకు 19 ఏళ్లలోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని నెల్లూరు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శారీరక, మానసిక ఎదుగుదలపై నులిపురుగులు ప్రభావాన్ని చూపిస్తాయనరు. దీని నివారించేందుకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 6 లక్షల 33 వేల386 మంది విద్యార్థులకు ఈ మాత్రలను వేయిస్తున్నామని తెలిపారు.

---------------------------

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేసుకుంటూ పాలన సాగిస్తోందని రాష్ట్ర పర్యాటక, శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్న ఆయన ఏలూరులో పాత్రికేయులతో మాట్లాడుతూ, యువతకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని మంత్రి తెలియచేస్తూ ..

వాయిస్ ..29 సెకన్లు

---------------------------

గుంటూరు జిల్లా మంగళగిరిలోని అంతర్జాతీయ క్రీడా మైదానంలో ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ –2025 ఈ రోజు ప్రారంభమైంది. భారతీయ ఆడిట్స్, అకౌంట్స్ విభాగం ఆధ్వర్యంలో విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 13వ తేదీ వరకు 4 రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ టోర్నమెంట్‌ను ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కల్లూరి భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన జట్లలో 80 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

---------------------------

వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వెట్టిచాకిరి నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు ఒంగోలులో నిర్వహించిన అవగాహనా ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 1976వ సంవత్సరం ఫిబవరి 9వ తేదీన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం అమలులోనికి వచ్చిందని, అప్పటి నుంచి ప్రతి ఏటా ఫిబవరి 9వ తేదీని వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. వెట్టి చాకిరీ చట్టప్రకారం నేరం అని, దీనిని ఎవ్వరూ ప్రోత్సహించరాదని ఆమె తెలుపుతూ,

వాయిస్.. 25 సెకన్లు

---------------------------

అటవీశాఖలో ఖాళీగా ఉన్న 689 పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా వచ్చే ఆరు నెలల్లో భర్తీ చేస్తామని అటవీ సంరక్షణ ముఖ్యాధికారి –పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి తెలిపారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, అటవీశాఖలో రేంజి, సెక్షన్, బీట్ అధికారులతో పాటు ఇతర ఉద్యోగాలను భర్తీ చేయనున్నామన్నారు. అటవీ శాఖ పట్టుకున్న 905 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని త్వరలోనే విక్రయిస్తామని చెప్పారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నగర వనాలను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటికే 61 చోట్ల పనులు ప్రారంభించామనీ తెలిపారు.

=====================